క్లుప్తంగా

ఆర్టీసీ ఉద్యోగులకు నగదు ప్రోత్సాహకాలు



డ్రైవర్లు, కండక్టర్లకు బహుమతులు అందజేస్తున్న డీఎం సుధాకరయ్య

పుంగనూరు: పుంగనూరు ఆర్టీసీ డిపోలో ఇంధనం పొదుపు చేసి ఆదర్శంగా నిలిచిన డ్రైవర్లు అన్వర్, చలపతి, పల్లెవెలుగు సర్వీసు కండక్టర్లు జి.బాబు, కిషోర్‌కు రూ.500 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను డీఎం సుధాకరయ్య బుధవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ, సంస్థలో ఇంధన పొదుపుతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న సిబ్బందిని సముచిత రీతిలో సత్కరించామన్నారు. ఉద్యోగులు సంస్థ పరిపుష్టికి ఇతోధికంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్యారేజ్ సూపర్‌వైజర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం' తనిఖీ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

బైరెడ్డిపల్లె: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో మధ్యాహ్న భోజనం పెట్టాలని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ఆదేశించారు. మండలంలోని నెల్లిపట్ల జెడ్పీ హైస్కూలులో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాజా కూరగాయలు, ఆకుకూరలతో సాంబారు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కేశవులు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కార్తీక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



మార్కెట్ యార్డులో స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

వి.కోట: మండలంలోని శివునికుప్పంలో వివిధ అభివృద్ధి పనులను బుధవారం, వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఉప మార్కెట్ కోసం మంజూరైన 7.09 ఎకరాల స్థలాన్ని స్థానిక సర్వేయర్‌తో సర్వే చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం ఉపమార్కెట్ ఏర్పాటుకు సన్నద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఈఈ హరినారాయణరెడ్డి, పాలకవర్గ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, సుబ్రమణ్యం, సంజీవకుమార్, శంకర్‌రెడ్డి, లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కేంద్ర కరువు బృందం పర్యటన

పలమనేరు: పలమనేరు వ్యవసాయశాఖ డివిజన్‌లో గురువారం కేంద్ర కరువు బృందం పర్యటిస్తుందని స్థానిక వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అన్నపూర్ణదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు మండలంలోని ఎస్ఆర్‌పురం, గుండ్లపల్లెలో వేరుశనగ పంట నష్టం, ఇతర పంటల పరిశీలన, కల్లాడు ఆర్‌బీకే సందర్శన.. ఆపై మధ్యాహ్నం రామకుప్పం మండలంలోని గొరివిమాకులపల్లె, బందార్లపల్లె గ్రామాలలో పంటలను పరిశీలించనున్నట్టు తెలియజేశారు.

16, 17 తేదీల్లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

పుంగనూరు: పట్టణంలోని బీఎంఎస్ క్లబ్‌లో ఈ నెల 16, 17న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు నానబాల సురేష్, తుంగా మంజు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులు లోకేష్, యశోదకుమార్ స్మారకార్థం ఈ టోర్నీని మిత్ర బృందం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తొలి నాలుగు స్థానాల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులుగా రూ.50 వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10 వేల చొప్పున అందజేస్తామన్నారు. క్రీడాకారులకు భోజనం, వసతి ఏర్పాట్లు కల్పిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులు తమ జట్ల పేర్లను 8919883221, 8309652231 సెల్ నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు.. ఈ పోటీలను లోకేష్, యశోదకుమార్ వర్ధంతి పురస్కరించుకుని మిత్ర బృందం మహమ్మద్, నవ యుగనాథ్, గంగాధర్ తదితరులు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

చిత్తూరు రూరల్: బంగారుపాళ్యం మండలంలో ఎస్ఈబీ అధికారులు దాడులు నిర్వహించారు. మహాసముద్రం వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న లోకనాథన్ (51) అనే వ్యక్తి వద్ద నుంచి 15 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఈ కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, ట్రైనీ సీఐ శ్రీరాం, ఎస్ఐ మోహన్‌బాబు, సిబ్బంది క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించేందుకే 'ఆడుదాం ఆంధ్రా'

- స్పోర్ట్స్ కిట్ల పంపిణీలో జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

పుంగనూరు: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ×ఆడుదాం ఆంధ్రా× క్రీడాపోటీలను తలపెట్టారని జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డితో కలసి ×ఆడుదాం ఆంధ్రా× స్పోర్ట్స్ కిట్లను సచివాలయాలకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. మండలంలోని 21 సచివాలయాలకు క్రికెట్ కిట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ మొదలైన ఆట వస్తువులను అందజేశామన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో క్రీడాకారులు వీటిని సద్వినియోగం చేసుకుని రాణించాలని, ప్రతిభావంతుల్ని ఎంపిక చేసి వారిని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్టు చెప్పారు. గ్రామీణ తమ క్రీడాప్రతిభను చాటేందుకు ఇదో మంచి వేదిక అని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నారాయణ, ఏఓ రాజేశ్వరి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, సచివాలయాల కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



క్రీడా వస్తువులను పంపిణీ చేస్తున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్లను బుధవారం ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తమ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజశేఖర్, కల్లూరు ఈఓ యుగంధర్, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు రవీంద్రారెడ్డి, గోవర్ధన్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: ఎంపీపీ యువరాజు చేతుల మీదుగా బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయాలకు ఆడుదాం ఆంధ్రా స్పోర్ట్స్ కిట్లను పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ, ఈ కిట్లను ఆడుతాం ఆంధ్రకు పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించే పోటీలను విజయవంతం చేయాలన్నారు. అంతేకాక నాన్ కాంపిటేటివ్ గేమ్స్‌లో భాగంగా 2 కే, 3కే మారథాన్, యోగా టెన్నికాయిట్, ప్రాంతీయ ఆటలు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, నాయకులు షామీర్, బాబు, సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



పులిచెర్లలో క్రీడాసామగ్రిని పంపిణీ చేస్తున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి



వి.కోట : స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ యువరాజు

'ఆడుదాం ఆంధ్రా' పోటీల గ్రౌండ్ పరిశీలన

రొంపిచెర్ల: మండలంలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా పోటీలకు క్రీడా మైదానాలను ఎంపీడీఓ రాజేంద్ర బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 1,824 మంది క్రీడాకారులను ఎంపిక చేయాలని లక్ష్యంగా నిర్దేశించిందని చెప్పారు. మండలంలో 2,643 మంది క్రీడలలో పాల్గొందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో 1,042 మంది పురుషులు, 1,072 మంది మహిళలు ఉన్నట్టు చెప్పారు. వీరికి ఈ నెల 15 నుంచి జనవరి 18వ తేదీ వరకు ఆటలపోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఆటల పోటీలకు గ్రామ సచివాలయాల్లో 8 గ్రౌండ్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీంఖాన్, కార్యదర్శి నాగరాజ, ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రాజేంద్ర తదితరులు

నియామకం

- వైఎస్సార్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కిశోర్

పలమనేరు/బైరెడ్డిపల్లె: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పలమనేరుకు చెందిన కిశోర్‌ను నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కిశోర్ గతంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా పనిచేశారు. తిరుపతిలో బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన కిశోర్

కళ్యాణోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

పెద్దపంజాణి: పలమనేరులోని శ్రీషిర్డిసాయి బాబా గుడి సమీపంలోని మైదానంలో ఈ నెల 16న శనివారం సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల మధ్య తిరుమల- తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీనివాస కళ్యాణోత్సవం కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప కోరారు. బుధవారం దీనికి సంబంధించిన కరపత్రాలను స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వెంకటగౌడ చొరవతో నిర్వహించ తలపెట్టిన ఈ దైవ కార్యంలో మండల నుంచి అధిక సంఖ్యలో దంపతులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగా రెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ శంకరప్ప, మాజీ ఎంపీటీసీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



కళ్యాణోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రెడ్డెప్ప

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ప్రభావతి



కంటి పరీక్షలను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి ప్రభావతి

గంగవరం: సీజనల్ వ్యాధులపై క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి ప్రభావతి ఆదేశించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపికై న క్యాటరాక్ట్ కేసులకు సంబంధించి తిరుపతి అరవింద్ ఆసుపత్రి వైద్యులు నిర్వహిస్తున్న కంటి పరీక్షల శిబిరాన్ని, అనంతరం పీహెచ్‌సీ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. వైద్యాధికారులు శ్రీనివాసులు, లహరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పాలనపైనే ప్రజలకు మక్కువ

-జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీకతీతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు జగనన్న పాలనపైనే మక్కువ చూపుతున్నారని, వచ్చే ఎన్ని కల్లో వైఎస్సార్ సీపీ అధిక మెజారిటీతో గెలుపొందుతుందని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు జోస్యం చెప్పారు. బుధవారం మండలంలోని పెద్దభర్నిపల్లె పంచాయతీ గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వార్డు, పంచాయతీలలో చేసిన అభివృద్ధి, మంజూరు చేసిన నిధులను ప్రజలకు వివరించారు. గతంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా అభివృద్ధి పనులతో జగనన్న చరిత్రాత్మక పాలన చేస్తూ, దేశంలోని అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసేలా చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని, ప్రజలు గతానికి, ప్రస్తుతానికి తేడాలను గమనించి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ మంజునాథ్, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, సచివాలయ అధికారులు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లె: నెల్లిపట్ల సచివాలయంలో...

నవరత్నాలతోనే అభివృద్ధి

పుంగనూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన నవరత్న పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా అన్నారు. బుధవారం 13వ వార్డు సచివాలయంలో డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. తాటిమాకులపాళ్యెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసి, మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్లతో కరపత్ర ప్రచారం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ, మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ నవరత్నాల ఫలాలను అందించామన్నారు. అలాగే అర్హులకు జగనన్న కాలనీలలో పట్టాలు ఇవ్వడంతోపాటు పక్కా గృహాలు మంజూరు చేశామన్నారు. జగనన్న కాలనీలు టౌన్‌షిప్‌లుగా మారాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేంద్ర, లలిత, కౌన్సిలర్ కొండవీటి నటరాజ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేస్తాం

పుంగనూరు: ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేస్తామంటూ ర్యాలీ నిర్వహించారు. బుధవారం మండలంలోని నేతిగుట్లపల్లెలో ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో డిజిటల్ బోర్డు ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేశారు. మా నమ్మకం నువ్వే జగనన్న ఫ్లెక్సీతో గ్రామస్తులు ర్యాలీ చేశారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా తామంతా కృషి చేస్తామని అమరనాథరెడ్డి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేంద్రరెడ్డి, ఎంపీటీసీ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న వల్లే సంక్షేమం

బైరెడ్డిపల్లె: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాజంపేట వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి అన్నారు. మండలంలోని నెల్లిపట్ల సచివాలయంలో బుధవారం 'వె ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. నెల్లిపట్ల సచివాలయ పరిధిలోని వివిధ పథకాల రూపేణా అర్హులైన వారికి నాలుగేళ్లలో 2.68 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరిందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, పార్టీ మండల కన్వీనర్ కార్తీక్, ఎంపీడీఓ రాజేంద్ర బాలాజి, వైస్ ఎంపీపీ రూప, వైఎస్సార్ సీపీ నేతలు జయకుమార్, సీఎస్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరు: డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న చైర్మన్



పుంగనూరు: నేతిగుట్లపల్లెలో ర్యాలీ



వి.కోట : ప్రసంగిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

బస్సు యాత్ర విజయవంతం చేద్దాం



నియోజకవర్గ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- నియోజకవర్గ నాయకులతో ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: ఈనెల 16న పలమనేరులో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చా రు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం ఆయన నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ మండలాల కన్వీనర్లు, సామాజిక వర్గాల ప్రముఖులు, వైఎస్సార్ అనుబంధ విభాగాలు, మైనారిటీ విభాగం నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో వేర్వేరు గా భేటీ అయ్యారు. ఆయన మాట్లాడుతూ, వైఎ స్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో బడుగులకు జరిగిన మేలుకు గుర్తుగా ఈ కార్యక్రమాన్ని ఓ విజయయాత్రలా, ఘనంగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం ఇప్పటికే అన్ని పనులు ముమ్మురంగా సాగుతున్నాయన్నారు. ఆయా మండలాల నుంచి భారీగా జనం వచ్చేలా నేతలు చూడాలన్నారు. రాష్ట్రంలోనే పలమనేరు సాధికార సభ ప్రభంజనంలా ఉండాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామని, దీనిని నియోజకవర్గ ప్రజలు దిగ్విజయం చేయాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి



ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా మేనేజర్ వాసు

రొంపిచెర్ల: ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ వాసు కోరారు. బుధవారం ఆయన మండలంలో ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించి సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, క్రిమి సంహారక మందులు వాడకంతో దిగుబడి వచ్చిన వ్యవసాయోత్పత్తులను వినియోగిస్తే వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంతోసాగు చేసిన పంటలను తింటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు సురేంద్రరెడ్డి, రమేష్, కోమల, రిసోర్స్ పర్సన్లు రెడ్డెమ్మ, విమల, శ్రీహరి, ఆనంతలక్ష్మి, సుధారాణి, రాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నా బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించండి

- కుప్పం ప్రజలకు రుణపడి ఉంటామన్న పద్మమ్మ

రామకుప్పం: నా బిడ్డను ఆశీర్వదించి కుప్పం ఎమ్మెల్యేగా గెలిపించాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ తల్లి పద్మమ్మ ప్రజలను కోరారు. మండలంలోని చెల్దిగానిపల్లె పంచాయతీలోని గ్రామాల్లో బుధవారం ఆమె పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే తన కుమారుడు భరత్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కుప్పం ప్రజలకు భరత్ అండగా నిలబడ్డారని చెప్పారు. కుప్పం అభివృద్ధి కోసం తన భర్త దివంగత నేత చంద్రమౌళి ప్రాణాలను సైతం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భరత్‌కు ఎమ్మెల్యేగా ఒక అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తల ఇంటికి వెళ్లి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజా, నేతలు సుబ్రమణ్యం, రాజారెడ్డి, జయచంద్రప్ప, నిరంజన్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ భరత్ తల్లి పద్మమ్మ

వైఎస్సార్ సీపీకి అండగా బలిజలు

పుంగనూరు: బలిజ కులస్తులందరూ ఐకమత్యంగా ఉండాలని పుంగనూరు కృష్ణదేవరాయ బలిజ సంఘ ప్రతినిధి పూలత్యాగరాజు అన్నారు. బుధవారం మదనపల్లెకు చెందిన బలిజ సంఘ నాయకులు పుంగనూరులో కృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పుంగనూరు బలిజలను ఆహ్వానించారు. త్యాగరాజు మాట్లాడుతూ, మదనపల్లె, పుంగనూరులో కూడా శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పుంగనూరు సమీపంలో శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌ను ఏర్పాటు చేసి, లక్షలాది రూపాయలు విలువ చేసే స్థలాన్ని బలిజలకు విరాళంగా ఇచ్చిన మంత్రి, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. బలిజలందరూ వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నానబాల మణి, గోపి, విజయ్, కుమార్, శివ పాల్గొన్నారు.



పుంగనూరులో ఆహ్వాన పత్రికలు పంపిణీ చేస్తున్న పూల త్యాగరాజు తదితరులు

రోగులకు మెరుగైన వైద్యం ముఖ్యం

వి.కోట: డాక్టర్లే దేవుళ్లని నమ్మి, వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన రోగులను వైద్యులు ఆప్యాయంగా పలకరించి, మెరుగైన వైద్యం అందించాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన స్థానిక సీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్, మందుల గదిని పరిశీలించారు. అనంతరం వైద్యులతో మాట్లాడారు. ఆస్పత్రిలో మౌలిక వసతులపై ఆరా తీశారు. వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని, మౌలిక వసతుల కల్పనలో లోటుపాట్లు ఉన్నపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.. ఎప్పటికప్పుడు మందుల సరఫరాలపై దృష్టి సారించి రోగులకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కిజియారాణి, కేశవులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



వైద్యులతో చర్చిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

'రైతు భేరి'కి అనుమతి లేదు

- నెలాఖరు వరకు పోలీస్ యాక్టు అమలు
- వాహనాలలో వెళ్లి ప్రభుత్వంపై దుష్ప్రచారం..7 కార్లు సీజ్ : సీఐ

సోమల: ఈనెల 15న సదుంలో రైతు భేరి సదస్సు నిర్వహిస్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై పుంగనూరు రూరల్ సీఐ కృష్ణారెడ్డి స్పందించారు. బుధవారం రాత్రి సీఐ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రైతు భేరి సదస్సుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి నెలాఖరు వరకు నియోజకవర్గంలో 30 పోలీస్ యాక్టును పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి విధించారని చెప్పారు. ఇదలా ఉంచితే, రైతు భేరి నిర్వహించే విషయమై రాత్రి పూట గ్రామాల్లోకి వెళ్లి అసత్య ప్రచారం చేస్తున్న వాహనాలు, వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. పెద్ద ఆవుపల్లె చెరువు వద్ద ప్రభుత్వంపై నిందారోపణలతో కరపత్ర ప్రచారం చేస్తున్న వారిని వాహనాలతో సహా గ్రామస్తులు అడ్డుకున్నటుసమాచారం అందడంతో ఎస్ఐ వెంకట నరసింహులు అక్కడికి వెళ్లి 7 కార్లను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే ప్రభుత్వంపై అసత్య ఆరోపణలతో కరపత్రాలను ముద్రించిన వారిపై కూడా దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.



సోమల పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన వాహనాలు